ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 203 | విజయవాడ, జనవరి 24, 1968 బుధవారం | 6 పేజీలు 12 పైసలు

mm FOAM
M.M. RUBBER CO (P) LTD MADRAS
the foam rubber of exclusive quality
దుప్పట్లు
దిండ్లు
ఊయెలింగ్ కిట్స్
కుషన్స్
డీలర్స్:
శివాకామర్షియల్ కార్పొరేషన్
రైట్స్ డిస్ట్రిబ్యూషన్ రాయల్టీ
గుంటూరు-1
ఫోన్ 856 (ఆఫీ) 1326 (రెసి) GEMINI

శ్రీ వాణీ సాహిత్య పజిలు
నం. 3 కి సొల్యూషన్

అడ్డము : 1. శ్రీవేంకటేశ్వరుడు 5. వట్టము 6. వాణి 7. ముది 9. కోపి 12. ఉపకారము 14. లగ్గ 15. బాపడు 17. బోధన 20. వలాయనము 23. కవి 24. సిరి

నిలువు : 1. శ్రీరంగము 2. కరుణ 3. రుద్రాణి 4. కర్దము 6. వాసి 8. దివకడుదు 9. కోయిల 10 కావిళము 11 పేడు 13. రసజ్ఞత 16. భామ 18. వక్రము 19. లాక 21. లావు 22 ముని

N.B. పజిలు లన్ను 4 వ పేజీలో చూడవలెను

బెంగుళూరులో హిందీవ్యతిరేక ప్రదర్శకులపై కాల్పులు

నగరంలో 1500 మందితో కూడిన ఉద్రిక్తసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసుల చర్య

పెక్కుచోట్ల చెలరేగిన అల్లరులలో ఐదుగురి మృతి

బెంగుళూరు, జనవరి 23 — దాదాపు 1500 మంది హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై నేడిక్కడ పోలీసులు కాల్పులు జరపగా ఐదుగురు మృతి చెందారు. ఈ ప్రదర్శకులలో అధిక సంఖ్యాకులు విద్యార్థులు.

నగరంలో రెండు ప్రాంతాలలో పోలీసులతో అల్లర్లు ప్రారంభమైనట్లు పోలీసులు నేటి మధ్యాహ్నం వరకు ఆ రౌండ్లు తరుచు జేశారు. ఈ ప్రాంతంలో జరిగే ఐదు కాల్పులు జరిపారు.

లాఠీలు, బాష్పవాయువు ఏమాత్రమూ కాగా, కాలు కాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు తెలియజేశారు.

మూడు బస్సుల దగ్ధం

ప్రదర్శకులు మూడు బస్సులను దగ్ధం చేశారు. వీటిలో ఒకటి చాల పెద్దది.

నగరంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడి వున్నది. పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

అల్లర్లు మొట్టమొదట నేడు ఉదయం నరసింహరాజా రోడ్లలో జరిగినవి. వీటి మార్కెట్ సమీపంలోని వీల్వర్ జూబ్లీపార్క్ రోడ్లు లోను ప్రారంభమైనవి. ఈ రెండు రోడ్లు వీటి మార్కెట్టు నుంచి బయలుదేరి టౌన్ హాల్ వద్ద కలుస్తవి.

ఈ అల్లర్లకు మొదటి వివరాలు ఇంకా తెలియలేదు. అయితే బస్సులను తగలబెట్టడం కాకుండా అవి సంహరించాయి.

నగరంలో రెండు ప్రాంతాలలో పోలీసులు కాల్పులు జరిపారు.

పోలీసులు దాదాపు మధ్యాహ్నం ఒంటి గంటకు కాల్పులు జరిపారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం కూడా జరిపారు.

అక్కడికి రెండు వర్తులగుల దూరంలో టౌన్‌హాల్ సమీపంలో వున్న పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయానికి వున్న నత్రకా ప్రతిబంధకాలు తునాతునాలు ధ్వంసమైనవి. బాష్పవాయు ప్రయోగం జరిపినట్టుగా ఎనవచ్చాయి.

పార్క్ ప్రాంతంలో ప్రదర్శకుల సంఖ్య బలం మరింత పెరిగి పోతున్నట్లు. వారు పోలీసులపై పెద్ద ఎత్తున రాళ్ళు రువ్వుతున్నట్లు వార్తలు నూచిస్తున్నవి.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు 30 నిమిషాలలో అయిదు రౌండ్లు తుపాకి కాల్పులు జరిపి, పెక్కు బాష్పవాయువు షెల్స్ ప్రయోగించారు.

రెండు గంటలకు మరొక తూటా పేల్చారు. పెక్కుసార్లు లాఠీ ప్రయోగాలు కూడా జరిపారు.

పోలీసు అధికారుల కథనం

యూనివర్సిటీకి సమీపంలో సర్ కృష్ణరాజ వర్కులి వద్ద విద్యార్థులు హెచ్చు సంఖ్యలో గుమిగూడి, పాలిటెక్నిక్ వద్ద కొట్టి కొయ్య ముక్కలను ప్రోగుచేసి వాటికి నిప్పు అంటించడంతో అల్లర్లు ప్రారంభమైనట్లు పోలీసు అధికారులు తెలియ జేశారు.

పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపి వారిని తరిమి వేశారు అయితే విద్యార్థులు ఎత్తుకు అడ్డు కాలేజి అవరణలో గుమిగూడి పోలీసులపైన దారిన పోయే వాహనాలపైన రాళ్ళు రువ్వారట.

వారిని తరిగి తరిమికొట్టగా, ప్రదర్శకులు మళ్ళీ నెయింటీమార్గా అస్తవ్యస్తపడ్డ పోగై, ఒక బస్సును ఆపి, దానిలోని ప్రయాణీకులను దించి, దానిపై పెట్రోలు పోసి నిప్పంటించారట.

అక్కడనుంచి పోలీసులు వారిని తరిమి కొట్టగా, ప్రదర్శకులు సందులు, గొందులు గుండా పరుగెత్తి పోలీసులపై రాళ్ళు విసిరారట.

బాష్పవాయు ప్రయోగంవల్ల కూడా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులు రెండవసారి కాల్పులు జరిపినట్లు ఒక పోలీసు ఉన్నతాధికారి తెలియజేశారు.

ఉప ప్రధాని బొమ్మల దహనం

నేటి ఉదయం విద్యార్థులు జయదేవ రాజ పారి చెట్టుకి ఎదుట ఉన్న ప్రధాని మొరార్జీ దేశాయి బొమ్మలను రెండింటిని తగులబెట్టారు.

రోడ్డుమీద "మొరార్జీ దహనం" అని వ్రాశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీసు కమిషనర్ స్వయంగా ఎప్పటికప్పుడు పరిస్థితిని అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

కమిషనర్ పరిస్థితిని గురించి వైస్‌రాయ్‌కు తెలియజేశారు. ఆయన తానేమి చేయగలనని కమిషనరే తనకుతోచినట్టు వ్యవహరించుకోవాలని చెప్పినట్టు తెలుస్తున్నది.

విద్యుత్తీవలె, నీరుకూడా సరఫరా పోలీసులకు విద్యార్థులకు మధ్యనేగాని, ప్రజలకు ఇందులో ప్రమేయంలేదట అయితే నేడు హైస్కూలు విద్యార్థులుకూడా ప్రదర్శనలలో పాల్గొన్నారు.

18 మంది అరెస్టు

బస్సులను తగుల బెట్టిన సంఘటనలో సంబంధం కలదని అరోపణపై పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు.

బెంగుళూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ ఆర్ వారం వరకు అనందరావు కాలేజీలు అనిం టికీ సెలవు ప్రకటించివున్నట్టు విద్యార్థులు కాలేజీలముందు హెచ్చుసంఖ్యలో చేరారు. పోలీసులు గట్టి బందోబస్తులు ఏర్పాట్లు చేశారు.

(మరి కొన్ని వార్తలు 4 వ పేజీలో)

లోకంతీరు

"మన మహర్షులకు అమెరికాలో మంచి గిరాకీగా వుందట. వీరందర్ని అక్కడికి పంపించేస్తే కావలసినంత విదేశీ మారకం!"

బీహార్ అసెంబ్లీలో బలాబలాల పరీక్షకు ప్రతిపక్షం సంసిద్ధత

పాట్నా, జనవరి 23 — బీహార్ ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం రేపు చర్చకు రావడానికి ముందుగానే అసెంబ్లీలో బలాబలాలను తేల్చుకొనడానికి కాంగ్రెసు - శోషిత్‌దళ్ సమాయత్తమౌతున్నది.

ఉభయ పక్షాల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానానికి సవరణ ప్రతిపాదించడం ద్వారా బలాబలాలను తేల్చుకోవాలని ప్రతిపక్షం యత్నిస్తున్నది.

మంత్రి తన ప్రసంగంలో మంత్రివర్గాన్ని అధిక సంఖ్యాకులు బలపరచడం లేదన్న అంశాన్ని చేర్చినందున సవరణ విలువు చ్చుతూ శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా ఈ సవరణ ప్రతిపాదించారు.

ఈ సవరణను సభవారు ఆమోదించిన పక్షంలో మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించినట్లు కాగలదు. గవర్నర్ ప్రసంగంపై నేడు ఓటింగ్ జరగవలసి వున్నది.

దీనిపై చర్చకు మరికొంత వ్యవధి అవసరమని ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా, మరి కొంతమంది సభ్యులు సూచించారు. రెండు రోజులకు బదులుగా నాల్గురోజులు గవర్నర్ ప్రసంగంపై చర్చ జరగాలని వారు సూచించారు.

ఈ సూచనను తాను పరిశీలించగలనని, అయితే దీని పర్యవసానాలు ఇవి అని ప్రకటించడానికి స్పీకరే శ్రీ దీనక్ లాల్ మండల్ పేర్కొనారు.

శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా తన సవరణ ప్రతిపాదిస్తూ మంత్రివర్గం 28 వ తేదీ సాయంత్రం నాటికి గంటల పరిమాణమే అధికారంలో వుండగలదని, సవరణను ఓటింగ్‌లో మంత్రివర్గం ఎదుట తిరస్కరిస్తే తాను గెలిగా నిశ్చయిస్తున్నట్టు చెప్పాడు.

ఈ ప్రకటనను ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా, ఉప ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్, శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా ఖండించి సవరణను ఓటింగ్‌కు పెట్టినప్పుడు ప్రతి ఎడుంబరి ప్రతులు తొలిగిపోగలవని అన్నారు.

ప్రధానికి, హోం మంత్రికి పి. సి. సి. అధ్యక్షుల విజ్ఞప్తి

బీహార్ అసెంబ్లీలో బలాబలాల పరీక్ష జరగేటట్టు ఏర్పాటు చేసుకోవలసిందిగా బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హోం మంత్రి శ్రీవై. బి. చవాన్‌లకు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు తాను కేంద్రనాయకులకు టెలిగ్రాములు ఎంపినట్టు అయన తెలియచేశారు.

ప్రస్తుత ప్రభుత్వం పడిపోతే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టవచ్చునన్న కొత్త ఎత్తికలను వచ్చిన వార్తలు ఆధారరహితమని, దురుద్దేశంతో కూడినవని పి. సి. సి అధ్యక్షుడు శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

శ్రీ బి. పి. మండల్ ప్రకటన

ప్రస్తుత మంత్రివర్గం పడిపోయినప్పుడు తాను ముఖ్యమంత్రి కావడం ఏ కక్షికి ఆమోదమే శోషిత్‌దళ్ నాయకుడు శ్రీ బి. పి. మండల్ పేర్కొన్నారు.

తాను ముఖ్యమంత్రిని కాగలనడంలో తనకెట్టి సందిహంలేదు అయిన ఒక ఎత్తికలో గోషిలో చెప్పాడు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏర్పడే అవకాశాలు లేవని శ్రీ మండల్ చెప్పాడు.

రాష్ట్రంలో సుస్థిర పరిపాలనను ఏర్పాటు చేయగల శక్తి సామర్థ్యాలు తమకు కలవని అయన స్పష్టం చేశారు. గవర్నర్ నిష్పాక్షికంగా వ్యవహరించగలడనే నమ్మకం విశ్వాసం కలదని అయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి సూచన

కొంతమంది కాంగ్రెసువాదులు తాను ముఖ్యమంత్రి పదవి పొందకుండా వచ్చిన ఆరోపణలపై ప్రధాని, హోంమంత్రి, రాష్ట్రపతి పక్షపాతంగా విచారణ జరపాలని ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా విన్నవించారు.

కేరళ ప్రభుత్వానికి చెందిన దాదాపు 21 వేల మంది కార్మికులు తరగతి ఉద్యోగులు ఫిబ్రవరి 14 వ తేదీలోగా తమ కోర్కెలను ఆమోదించకపోతే సమ్మె చేయగలమని ప్రభుత్వానికి హెచ్చరిస్తూ తీర్మానించినట్టు కొచ్చిన వార్త.

పశ్చిమాసియా సమస్య

ప్రధాని ఇందిరాగాంధీతో ప్రెసిడెంట్ టిటో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 23 — యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం రాష్ట్రపతి భవన్‌లో లాంఛనంగా రాజకీయ సంభాషణలు ప్రారంభించారు.

ఈ చర్చలు దాదాపు రెండుగంటల పాటు జరిగినవి.

దూరప్రాచ్యంలో పరిస్థితి గురించి వీరిరువురూ ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది.

ఎత్తిన అసియా పరిస్థితిపై కూడా వీరు పరస్పరం అభిప్రాయాలను తెలుసుకొన్నారు.

అంతర్జాతీయ సమస్యలపై ఇండియా, యుగోస్లావియా ప్రతినిధి వర్గాల మధ్య మంత్రుల స్థాయిలో రేపటినుంచి రెండు రోజులపాటు చర్చలు జరిపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఏడు అదనపు బిల్లులు ఆమోదించిన తర్వాత జనవరి 22 వ తేదీన కేరళ అసెంబ్లీ సమావేశం నిరవధికంగా వాయిదా పడినట్టు తిరువనంతపురం వార్త.

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనే నిమిత్తం హరియానా నుంచి వచ్చిన జానపద నృత్య కళాకారుల బృందం ఢిల్లీలో రిహార్సల్ చేస్తున్న దృశ్యం

చంద్రగళానికి మానవుని చేరవేసే రోదసీ నౌకా ప్రయోగ వైఫల్యం

అవరోహణ యంత్ర పరిక్షా విన్యాసంలో అపజయం కలిగినట్టు అమెరికా ప్రకటన

కేప్‌కెనెడీ, జనవరి 23 — అమెరికా స్థానిక కాలమానంప్రకారం నిన్న సాయంత్రం నాలుగు గంటలకు "అపోలో-5" రోదసీ నౌకను విజయవంతంగా భూకక్ష్యలోకి ప్రయోగించింది.

అయితే, 1970 నాటికి చంద్రగోళానికి మానవుని తీసికొని వెళ్ళడానికి అనువుగా రూపొందించిన ఈ వినూత్న అంతరిక్ష నౌక తన లక్ష్యానుసారంగా ఒక అపూర్వమైన, అత్యంత క్లిష్టమైన పరీక్ష విన్యాసాన్ని చేయడంలో విఫలమైనదని, అవరోహణకు ఉపయోగించే ఇంజన్‌ను నడపడంలో అది కృతకృత్యం కాలేక పోయినదని ఇక్కడ అమెరికన్ శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

ప్రయోగ వివరాలు

అమెరికా విన్నూత శాస్త్రజ్ఞులు కిప్రయోగించిన అపూర్వమైన రోదసీనౌక బరువు 16 టన్నులు. దీనిని సహాయంతో చంద్రమండలానికి 1970 నాటికల్లా మానవుని పంపడం సాధ్యం కాగలదని అమెరికన్ శాస్త్రజ్ఞులు ఉత్సాహిస్తున్నారు.

ఈ వినూత్న రోదసీనౌక సత్కుణాకారంలోకలదు. అది చంద్రమండలం చుట్టూతిరిగే రోదసీ నౌకనుంచి ఇదివరకు యాత్రికులతో విడివడి చంద్రగోళం మీదకు వెళ్ళి, తిరిగి తన మాతృనౌకలో చేరగలదని విశ్వసిస్తున్నారు.

నౌకా కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం నాలుగు గంటలకు ఈ విచిత్ర వాహనాన్ని 16 లక్షల పౌనుల కాలర్ రాకెట్ సహాయంతో భూకక్ష్యలోకి పంపారు.

ఈ ప్రయోగం అపూర్వమని, అత్యంత సంక్లిష్టమని అమెరికన్ శాస్త్రజ్ఞులు అభివర్ణించారు.

లూనార్ మాడ్యూల్ అవరోహణ, అదిరోహణ యంత్రాలు ఇంతకు ముందెన్నడు రోదసిలో ఎక్షితం కాలేదు.

అవరోహణ యంత్రాలను నడపడంలో పరీక్ష విన్యాసాలను నిర్వహించామే. ఈ విన్యాసాలు అపూర్వమైనవి. అత్యంత క్లిష్టమైనవి.

ఈ అపూర్వ ప్రయోగ కార్యక్రమం ప్రకారం చంద్రమండలం చుట్టూ తిరిగే రోదసీ నౌక నుంచి "లూనారి మాడల్" వేరుపోయి తన అవరోహణ, అదిరోహణ యంత్రాలను నడపుకొనడం ద్వారా చంద్రమండలంమీద దిగి, తిరిగి అక్కడ నుంచి అసలు రోదసీ నౌకలోకి చేరుకొనవలసి వుంటుంది.

ఈ ప్రయోగ విన్యాసాలు అపోలో నౌకను భూకక్ష్యలోకి పంపి, "లూనార్ మాడల్" యంత్రాలను ప్రయోగించడంలో చేసిన ప్రయత్నం విఫలమైంది.

"లూనారి మాడల్" కిరాయంకంగా భూ ప్రదక్షిణం చేస్తూ ఆస్ట్రేలియా మీదుగా పెసిఫిక్ సముద్రంలో అవరోహణకు అవయోగించే ఇంజన్‌ను ప్రేరేపించాలన్న రేడియో సంకేతాలను స్వీకరించలేకపోయింది. అది తన విన్యాసాన్ని చేయడంలో అపజయాన్ని పొందిందని రోదసీ అధికారులు ప్రకటించారు.

ఈ విన్యాసాన్ని చేయడం విజయాన్ని సాధించి వుండే చంద్రమండలం చుట్టూ తిరుగుతున్న రోదసీ నౌక నుంచి "లూనార్ మాడల్" వేరుపడి, తన అవరోహణ యంత్రాన్ని నడుపుకొనడం ద్వారా చంద్రమండలం మీద దిగడం సులభం కాగలదన్న విషయం ఎరుపరిచినట్లుండేది.

భూమిమీదనుంచి పంపిన రేడియో సంకేతాలను స్వీకరించిన పిమ్మట "అపోలో-5" రోదసీలో అవరోహణ యంత్ర పరిక్షగాన్ని సకాలంలో ప్రేరేపించలేకపోయినట్టు కనిపించింది. తన నిర్ణయమైన కాలంవరకు మండుతూ వుండడానికి బదులు అది వెనువెంటనే అపోలోనుంచి కొన్నిరట్యాలు లేని ప్రయోగ విన్యాసాలు తెలియచేశాయి.

అపోలో-5 రోదసీనౌక ప్రయోగ ప్రధాన లక్ష్యం, లూనారి మాడల్ అధిరోహణ, అవరోహణ యంత్రాలను పరీక్షించడం. ఈ యంత్రాలు పనిచేయడానికి అవసరమైన ఇంధనాన్ని కలిగివుండడం కూడా ఈ ప్రయోగ లక్ష్యాలలో ఒకటి.

కాంగ్రెసు పార్టీ ఆత్మ పరిశోధన చేసుకొనడం అవసరమైనది. అది బాగా పనిచేసే ఉద్దేశ్యం చూడాలని కొంత మంది పరిశీలకులు అభిప్రాయాలలో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ కిలిపించారు.

దేశపు పరిస్థితి కొలదుల ఒక తీర్మానం రూపొందించడం భావ్యం కాదని, భావించి, సంస్థ పనిచేస్తున్న తీరును పరిశీలించి, పని పద్ధతి చయిదానికి చర్యలను సూచించే నిమిత్తం కాంగ్రెసు అధ్యక్షుడు ఒక కమిటీని నియమించాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించినట్లు అసెంబ్లీలో పేర్కొన్నారు.

ఆ కమిటీ సూచనలను ఎ ఐ సి సి సభ్య సమావేశంలో ప్రతిపాదించడం జరుగుతుందని అయన అన్నారు.

కాంగ్రెసు పార్టీ అత్మ పరిశోధన చేసుకొనడం అవసరమైనది. అది బాగా పనిచేసే ఉద్దేశ్యం చూడాలని కొంత మంది పరిశీలకులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ కిలిపించారు.

ఫ్రంట్ ప్రభుత్వాలపట్ల కాంగ్రెసు పార్టీ వైఖరి

హైదరాబాద్ తీర్మానంపై ప్రతిపక్షాల దుష్ప్రచారానికి శ్రీ సాదిక్ అలీ ఖండన

న్యూఢిల్లీ, జనవరి 23 — కాంగ్రెసేతర ప్రభుత్వాలు పనిచేస్తున్న తీరును గురించి హైదరాబాద్ మహాసభలో జరిగిన చర్చ "ఫ్రంట్ ప్రభుత్వాలను పడగొటడానికి కాంగ్రెసు పార్టీ రూపొందించిన వ్యూహంలో ఒక భాగమని" ప్రతిపక్షాలు చెప్పడం అనుచితమని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పేర్కొన్నారు.

హైదరాబాద్ మహాసభ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాన కాంగ్రెసు కమిటీలకు పంపిన సర్క్యులరులో అయన ఈ విషయాన్ని వివరించారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలను పడగొట్టే ఉద్దేశం కాంగ్రెసు ఎన్నడు లేదని అ ప్రకటనలో స్పష్టంచేశారు.

పరిస్థితి తీవ్రతతో గమనించి, ప్రజలను అప్రమత్తులను చేయడం పెక్కు రాష్ట్రాలలో పెద పార్టీగా వున్న కాంగ్రెసు పార్టీ బాధ్యత అని ఆయన సర్క్యులరులో పేర్కొన్నారు.

కనిష్ట సిద్ధాంతాలుగల రాజకీయ పక్షాలతో ఏర్పడిన ఫ్రంట్ ప్రభుత్వాలు ఎలా పనిచేస్తున్నవో గమనించడం కాంగ్రెసు పార్టీ కర్తవ్యమని అయన అన్నారు. అవి బాగా పనిచేస్తున్నపక్షంలో ఆ పార్టీలు తమ పదవులనిస అవసరంలేదని అయన అన్నారు.

కాంగ్రెసు పార్టీ ఆత్మ పరిశోధన చేసుకొనడం అవసరమైనది. అది బాగా పనిచేసే ఉద్దేశ్యం చూడాలని కొంత మంది పరిశీలకులు అభిప్రాయపడ్డారు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ కిలిపించారు.

ప్రధాని కోసిగిన్‌తో హెరాల్డ్ విల్సన్ చర్చలు ప్రారంభం

మాస్కో, జనవరి 23 — బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న ఇక్కడకు వచ్చిన వెంటనే ప్రధాని కోసిగిన్‌తో ప్రపంచ సమస్యలపై సంభాషణలు ప్రారంభించారు.

ప్రధాని విల్సన్ మాస్కోలో దిగిన గంట లోపుగానే క్రెమ్లిన్ భవనంలోని ప్రధాని కార్యాలయంలో ఈ చర్చలు ప్రారంభమైనవి.

దక్షిణ వియత్నాంలో బేషరతు ఉత్తర్వు విడుదలకంటె ఈ ఏడాదిలో 4 లక్షల 50 గ్రామముల మేరకు తగ్గినట్టు కొచ్చిన్ వార్త.

జకర్తాలో యువకుల ప్రదర్శనలు

జకర్తా, జనవరి 23 — మూడు వేల మందికిపైగా ఇండోనేషియన్ యువకులు "ఆకలితో అలమటిస్తున్నాము" అని వినాదాలు చేస్తూ సైన్యాన్ని భాధరు చేయకుండా ప్రెసిడెంట్ జనరల్ సుహార్తో కార్యాలయాన్ని చుట్టుముట్టడానికి వెళ్ళారు.

తెల్లయూనిఫారంలో వున్న ఈ యువకులు ధరించిన, పెరుగుదలను అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం సైన్యాన్ని నిరసిస్తూ వినాదాలు చేశారు.

అవినీతి కి రోధక సంఘం అధ్యక్షులైన అటార్నీ జనరల్‌కు వ్యతిరేకంగా వీరు ప్రదర్శనలు జరిపారు. "అవినీతి విరోధక బృందం నిలిచేయడంలేదు" అనే వినాదాలు వ్రాసిన అట్టలను వారు చేబూనారు.

యువకులు కార్లలో ప్రధాన వీధులలోకి వచ్చారు. వారిని అరికట్టడానికి సైన్యం చేసిన ప్రయత్నం విఫలమైనది.

ఉక్కు కిరస్త్రాలను ధరించిన సైనికులు, పోలీసులు వచ్చారు కాని యువకులను అపడానికి ఎట్టి ప్రయత్నం చేయలేదు.

శ్రీ కె.బి. సహాయ్‌పై హక్కుల తీర్మానం

బీహార్ అసెంబ్లీలో ప్రతిపాదన

పాట్నా, జనవరి 23 — బీహార్ అసెంబ్లీలో నేడు వర్తారి హరిహరసింగ్, శ్రీఇంద్రామిశ్రా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయంపై తెచ్చిన హక్కుల తీర్మానాన్ని చర్చించడానికి స్పీకర్ శ్రీ దీనక్ లాల్ మండల్ అనుమతించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సచ్చిదానంద్ సింగ్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, యస్ టెట్ (వంటి నుంచి కోసిక్ కాంగ్రెసులోకి మారినందుకు ఇద్దరు సభ్యులకు శ్రీ సహాయ్ లంచమిచ్చినట్టు ఆరోపించారు.

వర్తారీ హరిహరసింగ్, శ్రీ ఇంద్రామిశ్రా శ్రీ కె బి. సహాయ్‌ల చర్య పరిహాస్యులకు, అంగీకరమైనదని శ్రీ సింగ్ వాదించారు.

కాంగ్రెసు సభ్యులైన శ్రీ సింగ్, శ్రీ మిశ్రాలను వాటింగ్ చేయడంనుంచి విరమించి, సభనుంచి బహిష్కరించాలని శ్రీ సింగ్ అర్థించారు.

కాంగ్రెసు సభ్యుడు కాని శ్రీ సహాయ్‌కు శిక్ష విధించాలని అయన కోరారు.

ఈ తీర్మానాన్ని హక్కుల కమిటీకి నివేదించడానికి నిర్ణయించారు. 15 రోజులలోపల ఈ విద్యాదును ఎగ్జిలించి, నివేదికను అందజేయవలసివుంటుంది.

పశ్చిమ సిసిలీలో భూకంపం రాగా నిర్వాసితులైన వేలాదిమంది కరువాదులు అధిక వర్షాలవల్ల తమ జీవనాధారాలు జరుగుబాటు అయ్యేనందున తిరిగి తమ నగరాలకు తరలి వెళుతున్నట్టు పారిస్కో వార్త.

బెంగుళూరు, జనవరి 22 — ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ పరేడ్‌కు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప హాజరవుతారు. బెంగుళూరునుంచి అయన జనవరి 26 వ తేదీన బయలుదేరుతారు.

మంజులావారి
నిలువు దోపిడీ
24 తెల్లవారుఝామున
(అనగా 25 గురువారం) ఉదయం
గం॥ 4-56 లకే విశాలాంధ్ర అంతటా
మ అభిమాన థియేటర్లలో
టిక్కెట్లు అమ్మబడును.
ఉదయం ఆటతోనే
చిత్రం
ప్రారంభించబడును.
JOTHEE

1968 జనవరి 24 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ నవమి
నవమి: ఉ॥ 9.20 విశాఖ: సా॥ 6 42
వర్జ్యం రా॥ 10.28 నుంచి 11 56 వరకు
దుర్ముహూర్తం: రా॥ 10 21 నుంచి 11.59 వరకు

1968 జనవరి 25 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ దశమి
దశమి: ఉ॥ 6.58 ఏకాదశి: తె॥ 4.40
అనూరాధ: సా॥ 5.05
వర్జ్యం: రా॥ 10 21 నుంచి 11.50 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

భాషాందోళన

మైసూరు విద్యార్థులు చాలా మంచివారని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అభిప్రాయం. దీన్ని ఎవ్వరు కాదనడం లేదు. మైసూరు విద్యార్థులే కాదు; అన్ని రాష్ట్రాల విద్యార్థులు మంచివారే.

కాని, శ్రీ నిజలింగప్ప పైదానితోపాటు మొన్న వెలిబుచ్చిన మరొక అభిప్రాయాన్ని మేము నమ్మలేకపోతున్నాము. మైసూరు విద్యార్థులలో నిజంగా హిందీ వ్యతిరేకత లేదని, బయటివారెవరో రాష్ట్రంలో ప్రవేశించి వారిని రెచ్చగొడుతున్నారని ఆయన అరోపించారు. బయటివారెవరో అంటే తమ ఉద్దేశంలో మద్రాసు, పరిసర ప్రాంతాలనుంచి వచ్చిన వారని కూడా ఆయన వివరించారు.

ఈ విధంగా శ్రీ నిజలింగప్ప ఎందుకు భావించవలసివచ్చిందో మాకు అర్థం కావడం లేదు. హిందీ వ్యతిరేకత మొట్టమొదటగా మద్రాసులోనే ప్రారంభమైవుండవచ్చు. ఆ వ్యతిరేకత తీవ్రరూపం దాల్చడం, పెద్ద ఎత్తున ఆందోళన జరిగిగడంకూడా మద్రాసులోనే ప్రారంభమై వుండవచ్చు.

అంతమాత్రాన ఇతర దక్షిణ రాష్ట్రాలలో, ఆ మాటకు వస్తే బెంగాల్ వంటి నాన్-హిందీ రాష్ట్రాలలో హిందీ వ్యతిరేకత లేదని అర్థం చేసుకోరాదు. హిందీని ఏకైక అధికార భాషగా నిర్ణయించడం పట్టగాని, నాన్-హిందీ ప్రజలకంటె హిందీ ప్రజలకు అధిక ప్రయోజనాలను పటం ద్వారా చేకూర్చడంపట్లగాని ఈ అన్ని రాష్ట్రాలలోను వ్యతిరేకత వున్నది. ఈ వ్యతిరేకత మద్రాసులో కంటె కొంత ఆలస్యంగా వ్యక్తమై వుండవచ్చు. కాని, మద్రాసువారి ప్రోత్సాహమే ఇందుకు కారణమని చెప్పడానికి వీలులేదు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాన్-హిందీ ప్రజల కిచ్చిన హామీలను చట్టబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిలు పట్ల మొదటలో అంత పెద్ద వ్యతిరేకత కానరాలేదు. కాని, దానికి కొన్ని సవరణలు జరిగిన తర్వాత బిలుకు జోడించి ఒక తీర్మానం ప్రవేశ పెట్టిన తర్వాత, దానివల్ల తమకు అన్యాయం జరగక తప్పదన్న ఆందోళన సహజంగానే దక్షిణ భారతీయులలో కలిగింది. ముఖ్యంగా విద్యార్థులకు అది ఆగ్రహకారణమైంది. ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ప్రస్తుతం విద్యార్థుల సమ్మెలు, ప్రదర్శనలు జరుపుతున్నారు. మైసూరు రాష్ట్రంలో కూడా ఇంతే జరుగుతున్నది. వారి హిందీ వ్యతిరేకోద్యమం దౌర్జన్యరూపం కూడా దాల్చుకున్నది. రైళ్లు అపివెయడం, రాళ్లు రువ్వడం యథావిధిగా జరిగిపోతున్నది. బెంగుళూరులో పోలీసుల కాల్పుల వరకు పరిస్థితి వెళ్లింది.

వారి ఉద్యమాశయంలో ఔచిత్యం లేదని మా అభిప్రాయం కాదు. కేంద్ర ప్రభుత్వం అనుసరించదలచిన భాషా విధానం వల్ల నాన్-హిందీ ప్రజలపై ఆదనపు భారం పడకతప్పదు. వారికి అన్యాయం జరగకతప్పదు. ఇది నిజమే కాని, అటి అన్యాయాన్ని తొలగించడానికి దౌర్జన్యోద్యమం మార్గం కాగలదా? ఇది ప్రత్యేకించి మా అభిప్రాయంగానే భావించనక్కర లేదు ఒకప్పుడు కొత్తరాహుల వల్ల తీవ్ర వైఖరిని అవలంబించిన డి. ఎం. కె. పార్టీ నాయకుడు, ప్రస్తుతం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వపు అధికార భాషా తీర్మానంవల్ల నాన్-హిందీ ప్రజలకు అన్యాయం జరిగే మాట నిజమని, అయితే, విద్యార్థులు దౌర్జన్యోద్యమం సాగించడం అనుచితమని ఆయన మందలించారు. భాషా విషయంలో న్యాయం జరిగేటట్టు చూడడానికి తాము యత్నిస్తామని, దాన్ని తమకు విడిచిపెట్టవలసిందిగా ఆయన తమ రాష్ట్ర విద్యార్థులకు హితబోధ చేశారు. దీన్నిబట్టి శ్రీ అన్నాదురై హిందీ అభిమాని అని ఎవరైనా అర్థం చేసుకుంటే పొరబాటు కాదా?

శ్రీ అన్నాదురై మాత్రమే కాదు. ఇతర దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఈ సమస్యపై మేమొక సంపాదకీయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భాషాందోళనలపై మౌనం వహించడాన్ని ప్రస్తావించాము. ఇప్పుడాయన తమ మౌనాన్ని విడిచిపెట్టడం హర్షించదగింది. మొన్న రాజమండ్రిలో మాట్లాడుతూ ఆయన భాషా సమస్యపై తాను ఢిల్లీలో చర్చలు జరిపి నాన్-హిందీ వారికి న్యాయం కలిగేటు చేయగలనని తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఇంగ్లీషునే అనుసంధానభాషగా కొనసాగించాలని, అదే కేరళ ప్రభుత్వ వైఖరి అని ఖండితంగా చెప్పారు. మైసూరు ముఖ్యమంత్రి కూడా భాషా శాసనం సరిగా నేవున్నా భాషా తీర్మానం కొన్ని సందేహాలు కలిగిస్తున్నదని, వాటిని తొలగించడం అవసరమని చెప్పారు.

అందుచేత దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులందరు — వారిలో ఇద్దరు కాంగ్రెసేతరులు కాగా, మరి ఇద్దరు కాంగ్రెసువారే — భాషావిధానం మారాలని భావిస్తున్నట్లే స్పష్టమవుతున్నది. నాన్-హిందీ ప్రజలకు న్యాయం కలిగేటు చూసే బాధ్యత తమకు విడిచిపెట్ట వలసిందిగా వారు చెబుతున్నారు. వారి విజ్ఞప్తిని మన్నించడం, తమ ఆందోళనను విరమించడం విద్యార్థుల విధ్యుక్త ధర్మంకాదా?

ఇండియా, యుగోస్లావియా

యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో ఇండియా సందర్శించడం ఇది మొదటిసారికాదు; నాల్గవసారి.

ఇన్నిసార్లు ఒక మిత్రదేశాన్ని మరొక మిత్రదేశం అధినేత సందర్శించడం అరుదుగా జరిగే సంఘటనే. ప్రెసిడెంట్ టిటో కడచిన పదమూడేళ్లలో ఇండియాకు నాల్గుసార్లు వచ్చి పర్యటించడాన్ని బట్టే, ఆయనకు మనదేశం పట్లగల గాఢాభిమానాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఇండియా, యుగోస్లావియాల మైత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కాలంలోనే దృఢపడింది. విధానాలలోనే కాక వ్యక్తిగతంగా కూడా నెహ్రూ, టిటోలు నన్నిహితులైనారు. మార్షల్ టిటో కమ్యూనిస్టు రాజ్యకూటం నుంచి విడివడి స్వతంత్ర మార్గాన్ని అనుసరించడంలో చూపిన ధైర్యసాహసాలు నెహ్రూ మెప్పుదలను పొందగా, నెహ్రూ ప్రపంచ శాంతికై చేసిన అవిరళకృషి, ఆయన అలీన విదేశాంగ విధానం టిటోకు అనుసరణీయాలైనాయి. ఆనాటి నుంచి పెంపొందుతూవచ్చిన అలీన దేశాలలో ఇండియా-యుగోస్లావియాలు అరబ్ రిపబ్లిక్‌తో పాటు ఇంచుమించుగా నాయకత్వం వహిస్తూవచ్చాయి.

అది ప్రపంచ రాజకీయాలకు సంబంధించినంత వరకు కాగా, ఉభయదేశాలకు సంబంధించిన విషయాలలో కూడా ఇండియా, యుగోస్లావియాల సాన్నిహిత్యం దిన దిన ప్రవర్ధమానమౌతున్నది. ఆర్థికంగా యుగోస్లావియా పెద్దగా అభివృద్ధి చెందినదికాదు మనవలెనే అది కూడా సత్వర పారిశ్రామికాభివృద్ధిని సాధించుకొనాలనే ఆతురతతో కృషి సాగిస్తున్నది. ఈ కృషిలో ఉభయ దేశాలు ఒకదానికొకటి సహాయపడుతున్నాయి. అనేక చిన్న, పెద్ద పరిశ్రమలలో యుగోస్లావియా ఇండియాకు ఓపిన మేరకు సహాయం చేస్తున్నది. ఉభయ దేశాల మధ్య వాణిజ్యం ఏటేటా వృద్ధిచెందుతున్నది. రాజకీయ వ్యవస్థలలో అవి విభిన్నమార్గా లనుసరిస్తున్నప్పటికి ఆ విభిన్నత పరస్పరార్థిక సహకారానికి అడ్డురావడం లేదు.

ప్రెసిడెంట్ టిటో ఇండియావట్ల తన అభిమానాన్ని వ్యక్తంచేయడానికి మరొకమారు రావడం ముదావహం. ఆయన రాకతో ఉభయ దేశాల సంబంధాలు ఇంకా పరస్పర ప్రయోజనకరంగా పెంపొంద గలవని [illegible]

తమిళ సదస్సులో కొన్ని అపశ్రుతులు

టిటోవల జరిగిన తమిళ సదస్సుకు తమిళులను అభినందిస్తూనే ఆ సందర్భంలో జరిగిన కొన్ని విషయాలకు మనం విధారించక తప్పదు.

గత వైభవానికి తీర్థి, ప్రాచీనసంస్కృతుల ప్రశంసలను గురించి ఎవ్వరికీ బాధ వుండనక్కరలేదు.

అయితే, మన సహిష్ణుతను అసహనాతతో విరూపించుకోలేము. తపాలాబిళ్ళ ఆవిష్కరణను రద్దు చేయడం అసహనాన్ని మాత్రమేకాదు. దాన్ని ఉపయోగించుకోదలచిన తమిళేతరులను అవమానించడమే కాగలదు. ఆ స్టాంపుపై 'భారత్' అనే పేరు వాగరిలో వుంది. తామ మన్లేమలు. క్రీస్తీయన్ పల్లి సహనం ప్రదర్శించామని తమిళులు చెప్పే ప్రయోజనం లేదు. వారు బలప్రయోగంతో తమిళనాడులో ప్రవేశించారు. వారిపట్ల సహనం వహించక చేసేదేమున్నది?

బ్రిటిష్‌వారి హయాములో ఇంగ్లీషు భాష మనపై బలవంతాన రుద్దబడింది. అది ఇప్పటికీ తమిళ భాష, తమిళసంస్కృతుల అభివృద్ధికి భంగకరంగా వుండనేవుంది. తమిళ భాషాభివృద్ధికి, ఆ మాటకు వస్తే భారతీయ భాష లన్నింటి అభివృద్ధికి హిందీ కాక, ఇంగ్లీషే అవరోధంగా వుంది.

ఇలాంటి దృక్పథాలవల్ల భారతీయుల మనస్సు ఎంత నొచ్చుకుంటుందో ఆ సదస్సు నిర్వాహకులు గుర్తించి వుండరు.

పోతే, ఈ సందర్భంలో ఆందోళన కరమైనట్టి తమిళ భాషను అనుసంధాన భాషగా చేయాలన్న సూచన దాన్ని ఒక "తోక"గా అనుసంధానచ్చు

శ్రీ
ఆర్. ఆర్. దివాకర్
(బీహార్ మాజీ గవర్నర్)

ఆర్థిక రంగంలో నవి చేస్తున్నా అవి దేశానికి ఎంతో ప్రమాదకరం.

వైవిధ్యంలో ఏకత్వం

భారతీయ సంస్కృతిలో వైవిధ్యం వున్నప్పటికీ, దానిలో ఏకత్వం వుంది దాని పూర్వం మనదేశంపై దాడిచేసిన ఎడిశీయులు భావిస్తూవచ్చారు. వైవిధ్యమే భారతీయ సంస్కృతిలోని విశిష్టత అని వారి అభిప్రాయపడుతూవచ్చారు కూడా అయితే, భాషారాష్ట్రాల నిర్మాణం తర్వాత భారతీయ సంస్కృతిలోని ఈ వైవిధ్యానికి విఘాతం ఏర్పడింది. మనం తగిన చర్యలు తీసుకొనకపోతే, ఇండియా ఇండియాగా వుండదు. యూరప్ అవుతుంది. అన్నదు దేశంలోని వివిధ రాష్ట్రాలు సార్వభౌమత్వం ఏదేశీయ శక్తులకు ఆటస్థలంగా మారినట్లు వియత్నామ్, కొరియా జరిగింది ఇక్కడ జరగవచ్చు. ఈ విచ్ఛిన్నకరశక్తులకు ఇప్పటికే విదేశసహాయం వుండవచ్చు. ఇండియాలో అల్లకల్లోలం సృష్టించడానికి ఈ విచ్ఛిన్నకరశక్తులు విదేశాలను ఆహ్వానం కావచ్చు కూడా.

సంకుచిత త్వం

ఇండియాకు సమగ్ర సంస్కృతి వున్నప్పటికీ, ఈ సంస్కృతిని తమ సొంత ధోరణిలో వ్యాఖ్యానం చేస్తున్న ప్రాంతాలు, భాషలు వున్నాయి. ఈ వ్యక్తీకరణలు ప్రత్యేకసంస్కృతులుగా కొందరు సంకుచిత తత్వవాదు ప్రచారంచేయిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ మొత్తం మానవాళి ఏకమౌతుండగా ఈ రకమైన పోకడలు దీర్ఘకాలికకాక, ఎకాలికంగానికే దారితీయగలవు ఈ ప్రయత్నం దీర్ఘకాలికంగా కూడా సఫలమైనదికాదు. భారతీయ సంస్కృతికి బహుముఖ రూపాలను అర్థం చేసుకున్నా ఈ ప్రయత్నాలు సఫలమైనకావని అవగాహన కాగలదు ఎవరికి వారు తమ సంస్కృతి మహోన్నతమైనదని భావిస్తూ, తమ ప్రాచీన కీర్తి ప్రతిష్ఠలను సంప్రదించుకొనడం ప్రారంభించిన, మనం శతాబ్దాల క్రితపు మన సంస్కృతిలో సాధించిన సమగ్రతను మన్నుకాలాలు.

ఈ విషయాలన్నింటిపై మనంతీవ్రంగా ఆలోచించ వలసిన సమయం ఆసన్నమైనదని నేను భావిస్తున్నాను. లేకపోతే ఈ విచ్ఛిన్నకర పోకడలు మొత్తం దేశానికే విఘాతాన్ని సంఘటించ గలవు.

స్నేహశీలి, శాంతి సైనికుడు మార్షల్ టిటో

యుగోస్లావియా పోవలిస్టు ఫెడరల్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ జోసిప్ బ్రాజ్ టిటో రాజకీయ యాత్రలు ఆయనను దాదాపు ప్రతికేళ్ళలో పలుమార్లు దేశాలకు తీసుకువెళ్ళాయి. కొన్ని దేశాలకైతే టిటో ఒకటికన్న ఎక్కువసార్లు వెళ్ళారు. ఆయా దేశాల నాయకులకు మధ్య ఏర్పడిన పరిచయం మైత్రీకాగా, ఆయా దేశాల ప్రజల, యుగోస్లావ్ ప్రజల మధ్య మైత్రి ఏర్పరిచింది.

మొదటి విదేశ యాత్ర

రాజకీయజ్ఞుడుగా టిటో మొదటి విదేశ యాత్ర ప్రథమ ప్రపంచ సంగ్రామం ముమ్మరంగా జరుగుతుండగా జరిగింది. జాతీయ విముక్తి సేనల అధినేతగా మార్షల్ టిటో అవుసు ఇటలీకి వెళ్ళి బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌ను కలుసుకున్నారు. అక్కడి నుంచి మాస్కోలో స్థానిక తర్వలకై వెళ్ళారు.

1945 లో యుగోస్లావియా ఫెడరల్ ప్రజా రిపబ్లిక్ ఏర్పడినపుడు టిటో ప్రధాన మంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఆయన యాత్రలు యుగోస్లావియా ఇతర దేశాల మధ్య మైత్రిని పెంపొందించడానికి దోహదం చేశాయి. యుగోస్లావియా వలనే, యుగోస్లావియా చుట్టు ఎక్కువ దేశాలు కూడా యుద్ధాలవలన దెబ్బతిని వున్నాయి. వాటితో స్నేహసంబంధాలను నెలకొల్పడం యుగోస్లావియా ప్రథమ కర్తవ్యమయింది.

1953 లో రిపబ్లిక్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాక టిటో మొదటి పాలిగా ఒక సమీప దేశానికి, రెండవ పనందయుద్ధంలో తమకు సాయపడిన గ్రీసుకు వెళ్ళారు. ఈ యాత్ర వలన యుగోస్లావియా యుద్ధ కాలంలో సంపాదించిన కీర్తి ధృవపడింది. యుద్ధం కాలంలో వలెనే శాంతి సమయంలోను యుగోస్లావియాకు నాయకత్వం వహించిన టిటో కీర్తి ఇనుమడించింది.

ఈ కాలంలోనే యుగోస్లావియా మూడవ ప్రపంచం" అని పిలువబడే అలీన రాజ్యాలతో ఇకోదికంగా స్నేహసంబంధాలను ఏర్పరచుకోగాంది. భారతదేశం ఎన్నో ఇతర ఆఫ్రో, ఆసియారాజ్యాలు సుదీర్ఘ దాస్యం నుంచి తమ కిహోంది స్వేచ్ఛను పొందాయి. ఈ కాలంలోనే ఈ రాజ్యాలన్నింటికి యుగోస్లావియా మిత్రదేశంగా నిలిచింది. క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నిటికను మైత్రి యుగోస్లావియా లక్ష్యం.

ప్రచ్ఛన్నయుద్ధ సమయంలో శాంతి యాత్రలు

అది ప్రచ్ఛన్న యుద్ధకాలం. ప్రాక్ పశ్చిమ ప్రపంచాలమధ్య ఎత్తైన గోడలు లేచాయి. ఆ వాతావరణంలో, అప్పుడుప్పుడే స్వేచ్ఛపొందిన చిన్నచిన్న రాజ్యాలు తమ జాతీయలక్ష్యాలసిద్ధికి ఎదుటి యూ చూడ లేక పోయాయి. అప్పుడు టిటో శాంతి స్నేహశీలతనాలతో ఆసియా, ఆఫ్రికా దేశాలను సందర్శించారు. ఎడబాటు నూపరించిపెడెంట్ శ్రీ ఎ. వి. రామచంద్రరావు అక్కడకు వెళ్ళి దాదాపు 35 మంది విద్యార్థులను కనడేశం తీసుకొని వారి మంచి పోకు వ్రతాలను తీసుకొని పదిలి వేసినట్టు కూడా తెలుస్తున్నది.

భీమవరంలో విద్యార్థుల సమ్మె

భీమవరం, జనవరి 23— స్థానిక ఎల్. ఎన్. ఆర్. కాలేజికి చెందిన విద్యార్థులు నిన్నటినుంచి సమ్మె చేస్తున్నారు.

నెల్లూరులో తీవ్రస్థాయిని హిందీ వ్యతిరేక ఆందోళన

("ఆంధ్రజ్యోతి" వార్తలు) నెల్లూరు, జనవరి 23—

హిందీ వ్యతిరేక ఆందోళన నిన్నటి నుంచి హైస్కూల్ విద్యార్థులు కూడా పాల్గొనడంతో, ఇక్కడ తీవ్రస్థాయి నందుకొన్నది.

నెల్లూరు పట్టణంలోను, ఇతరప్రాంతాలలోను గత 17 వ తేదీనుంచి విద్యార్థులు వరుసగా పనిచేయడం లేదు.

నెల్లూరు పట్టణంలోని అన్ని హైస్కూల్ విద్యార్థులు సోమవారంనుంచి తరగతులకు గైర్హాజరవుతున్నారు.

ఇంతవరకు పట్టణంలో ఆందోళన శాంతియుతంగానే కొనసాగుతున్నది. ఎట్టి సంఘటనలు జరిగినట్టు వార్తలు లేవు.

అన్ని కాలేజీలకు, స్కూళ్ళకు, సాంకేతిక విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు గతరాత్రి ఇక్కడ సమావేశమై తమ ఆందోళనను విరవధికంగా కొనసాగించాలని నిర్ణయించారు.

విద్యాసంస్థల మూసివేత

తత్ఫలితంగా స్థానిక వి. ఆర్. కాలేజి, వి. ఎ. ఆర్. సి. హయ్యర్ సెకండరీ స్కూల్‌ను నేటినుంచి విరవధికంగా మూసివేశారు.

సంఘ వ్యతిరేకశక్తులు, కొన్ని రాజకీయపక్షాలు, విద్యార్థులు హింసాయిత చర్యలకు దిగేటట్టు ప్రయత్నాలు చేస్తున్నవని చెప్పబడుతున్నది.

నిషేధాజ్ఞల జారీ

ముందుగా అనుమతి లేకుండా ఏ విధమైన ఊరేగింపులు జరపరాదని పోలీసులు నిన్నటినుంచి నిషేధాజ్ఞలు జారీ చేశారు.

శుక్రవారం 30 వ సెక్షన్ కింద జనవరి 22 వ తేదీ వరకు ప్రత్యేకాజ్ఞలు జారీ చేశారు.

కొడవలూరులో అల్లర్లు

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలో వున్న కొడవలూరు గ్రామంలో, హిందీ వ్యతిరేక ఆందోళన నిన్న హింసాయిత రూపం దరించింది.

కొడవలూరు కాలేజి విద్యార్థులు కొడవలూరు ప్రాంతంలోగల కొత్తకావలి సమీపంలో రైలు పట్టాలపై రాళ్ళు పరచి రాకపోకలను నిలిపివేశారు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఒక లారీ పట్టాలపై నిలిచిపోయింది. ఆ లారీ డ్రైవర్ కిందకు దిగి పారిపోయాడు. ఆ లారీ ఇంజిన్ కిందకు వెళ్ళి దాదాపు 35 మంది విద్యార్థులు కనడేశం తీసుకొని వారి మంచి పోకు వ్రతాలను తీసుకొని పదిలి వేసినట్టు కూడా తెలుస్తున్నది.

చీరాల

చీరాల జనవరి 23 — హిందీ వ్యతిరేక ఉద్యమం తిరిగి నిన్న ఇక్కడ ప్రారంభమైనది. స్కూళ్ళు, కాలేజీ మామూలుగా తెరిచారు. విద్యార్థులు వీధులలో హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ స్థానం కాలాల వద్ద చేరి విద్యార్థినులను కూడా బయటకు రావలసిందిగా ప్రేమపూర్వకంగా కోరారు. ప్రేమపూర్వకంగా ఈ సంగతిని విద్యార్థినులకు తెలియచేస్తామని, విద్యార్థులను వెళ్ళిపోవలసిందిగా కోరారు. ఇందులకు కొందరు విద్యార్థులు వెళ్ళిపోదామని మరికొందరు విద్యార్థినులు బయటకు వచ్చేంత వరకు ఉండవలసిందని వారిలో వారు వాదిస్తున్న సమయంలో పోలీసు వారి సంఘం మేరకు తరువాత విద్యార్థులు అందరు వెళ్ళిపోయారు. విద్యార్థినులు మాత్రం ఈ ఉద్యమంలో మొదటినుంచి పాల్గొనడంలేదు.

వాయిదా కళాశాల విద్యార్థులుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వం వైఖరికి విరవరంగా వీరు ఈ సమ్మె చేస్తున్నారు.

కాలేజి విద్యార్థినులు కూడా తరగతులకు హాజరు కాలేదు.

పెద్దకన్నలి

కాళహస్తి, జనవరి 23— పట్టణంలోనే కాక గ్రామీణ ప్రాంతాలయిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు పెద్దకన్నలి, తొండవాడు, ఊరందూరు, బుద్ధినాయుడు కండ్రిగ విద్యార్థులు స్థానికపట్టణ ఎరపు పాఠశాల పాఠశాల విద్యార్థినులు హిందీవ్యతిరేక ఉద్యమం సందర్భంగా గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. విద్యార్థి సంఘాలు రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర విద్యామంత్రికి, రాష్ట్రముఖ్యమంత్రికి టెలిగ్రాములద్వారా తమ ఆందోళనను వ్యక్తీకరిస్తూ హిందీని బలవంతంగా తమపుఅంటకట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు వర్గికి విరాళాలు

ఎం.పి.లకు, ఎం.ఎల్.ఎ.లకు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 23— కాంగ్రెసు పార్టీ ఎదుర్కొంటున్న ఆర్థిక చిక్కులను అధిగమించడానికి ఒక నెల జీతంకాని, అంతకన్నా ఎక్కువగా ఇవ్వవలసిందిగా మంత్రులతో పాటు రాష్ట్రాల శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర శాసన సభలలో 2145 మంది పార్లమెంటు ఉభయ సభలలో 4.4 మంది, కాంగ్రెసు సభ్యులు వున్నారు.

ఈ సభ్యులకు శ్రీ వాడిక్ అలీ ఒకలేఖ వ్రాస్తూ పార్టీ పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెసు అధ్యక్షుడు త్వరలో ఒక కమిటీని నియమించ గలరని తెలియ జేశారు.

మామూలు కార్యక్రమాలను కొనసాగించడానికి, కొత్త కార్యక్రమాలను చేపట్టడానికి ఎ.ఐ.సి.సి.కి నిధులు అవసరమని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ విజ్ఞప్తిని పురస్కరించుకొని కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ సహాయ మంత్రిణి శ్రీమతి పి. అరి. గుహ తమ నెల జీతం 2.50 రూపాయలను చెక్కు పంపారు.

కలకత్తాలో పోలీసు వర్గాల సంఘర్షణ

ఏడుగురికి గాయాలు

కలకత్తా, జనవరి 23— నిన్నరాత్రి ఇక్కడ సాయుధ పోలీసులకు, పరిహద్దు భద్రతాదళం సభ్యులకు మధ్య జరిగిన ఒక ఘర్షణలో ఏడుగురు కానిస్టేబుల్స్, ఒక పోలీసు అధికారి గాయపడ్డారు.

థర్డ్ మండ్ హార్బర్ రోడ్డుపై వున్న పోలీసు బ్యారక్ వద్ద ఈ సంఘర్షణ నిన్న రాత్రి 9 గంటలకు ప్రారంభమై రెండు గంటలపాటు కొనసాగింది. రైఫిల్ బట్స్ లాఠీలు వినియోగించ బడ్డాయి.

పీ యర్ పోలీసు అధికారి తీవ్రంగా చేసికాని నడ్డ చెప్పగా ఉభయ వర్గాల పోరాట ప్రదేశం నుంచి నిష్క్రమించాయి.

రాజస్థాన్ ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ఓటమి

జైపూర్, జనవరి 23— రాజస్థాన్ ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని నేడు అసెంబ్లీ తిరస్కరించింది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 52 వోట్లురాగా, ప్రతికూలంగా 96 వోట్లు వచ్చాయి

ఒక ఇండిపెండెంటు సభ్యుడు మాత్రం ఏ పక్షానికి వోటు చేయలేదు.

ప్రతిపక్షం వాకౌట్

రాజస్థాన్ శాసనసభలోని నేడు మొత్తం ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

గ్రామీణ ప్రాంతాలలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి "సాక్షరభారతి" పథకాలను వసూలు చేసినందుకు ప్రతిపక్షం తన తీరవనను వ్యక్తంచేసింది.

బాంబులు

హైదరాబాద్, జనవరి 23— నిన్న స్థానిక ఎల్. ఆర్. కాలేజి హయ్యర్ సెకండరీ లేదనీ ఆర్మీ హైస్కూలు విద్యార్థులు, హిందీకి వ్యతిరేకంగా సమ్మె చేశారు.

మారిషస్‌కు బ్రిటిష్ సేనల తరలింపు

సింగపూర్, జనవరి 23— మారిషస్ దీవులలో అల్లర్ల దృష్ట్యా, గవర్నర్ సర్ జాన్ షారెట్ కజ్జప్తిని పురస్కరించుకొని నేటి ఉదయం సింగపూర్ నుంచి బ్రిటిష్ సేనలను విమానాలలో అక్కడకు తరలిస్తున్నారు.

ఈ తరలింపు సాధిక కాలమానం ప్రకారం నేటి ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైనది.

గత అక్టోబర్‌నుంచి ఇక్కడ వుంటున్న రాయల్ మైరీన్ దళం 48 వ కమాండోకు చెందిన హెలికాప్టర్ సి-130 విమానంలో ఈ సైనికులను తరలిస్తున్నారు.

అమెరికా అణ్వస్త్రవాహక విమాన ప్రమాదం

వాషింగ్టన్, జనవరి 23— అణ్వస్త్రాలను తీసుకొని వెడుతున్న అమెరికన్ బి-52 విమానం గ్రీన్‌లాండ్‌లో కూలిపోయినట్టు దీన్ని ఇక్కడ అధికారవర్గాలవారు తెలియజేశారు.

ఈ విమానం మంచులో కూరుకొని పోయినట్టు తెలుస్తున్నది.

ఈ విమానంలోని బాంబులు ప్రేలి ప్రమాదం లేనిది కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విమాన సిబ్బందిలోని ఏడుగురిలో అయిదుగురు మందికంగా వున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసు వర్గికి విరాళాలు

ఎం.పి.లకు, ఎం.ఎల్.ఎ.లకు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 23— కాంగ్రెసు పార్టీ ఎదుర్కొంటున్న ఆర్థిక చిక్కులను అధిగమించడానికి ఒక నెల జీతంకాని, అంతకన్నా ఎక్కువగా ఇవ్వవలసిందిగా మంత్రులతోపాటు రాష్ట్రాల శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర శాసన సభలలో 2145 మంది పార్లమెంటు ఉభయ సభలలో 4.4 మంది, కాంగ్రెసు సభ్యులు వున్నారు.

ఈ సభ్యులకు శ్రీ వాడిక్ అలీ ఒకలేఖ వ్రాస్తూ పార్టీ పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెసు అధ్యక్షుడు త్వరలో ఒక కమిటీని నియమించ గలరని తెలియ జేశారు.

మామూలు కార్యక్రమాలను కొనసాగించడానికి, కొత్త కార్యక్రమాలను చేపట్టడానికి ఎ.ఐ.సి.సి.కి నిధులు అవసరమని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ విజ్ఞప్తిని పురస్కరించుకొని కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ సహాయ మంత్రిణి శ్రీమతి పి. అరి. గుహ తమ నెల జీతం 2.50 రూపాయలను చెక్కు పంపారు.

కలకత్తాలో పోలీసు వర్గాల సంఘర్షణ

ఏడుగురికి గాయాలు

కలకత్తా, జనవరి 23— నిన్నరాత్రి ఇక్కడ సాయుధ పోలీసులకు, పరిహద్దు భద్రతాదళం సభ్యులకు మధ్య జరిగిన ఒక ఘర్షణలో ఏడుగురు కానిస్టేబుల్స్, ఒక పోలీసు అధికారి గాయపడ్డారు.

థర్డ్ మండ్ హార్బర్ రోడ్డుపై వున్న పోలీసు బ్యారక్ వద్ద ఈ సంఘర్షణ నిన్న రాత్రి 9 గంటలకు ప్రారంభమై రెండు గంటలపాటు కొనసాగింది. రైఫిల్ బట్స్ లాఠీలు వినియోగించ బడ్డాయి.

పీ యర్ పోలీసు అధికారి తీవ్రంగా చేసికాని నడ్డ చెప్పగా ఉభయ వర్గాల పోరాట ప్రదేశం నుంచి నిష్క్రమించాయి.

రాజస్థాన్ ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ఓటమి

జైపూర్, జనవరి 23— రాజస్థాన్ ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని నేడు అసెంబ్లీ తిరస్కరించింది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 52 వోట్లురాగా, ప్రతికూలంగా 96 వోట్లు వచ్చాయి

ఒక ఇండిపెండెంటు సభ్యుడు మాత్రం ఏ పక్షానికి వోటు చేయలేదు.

ప్రతిపక్షం వాకౌట్

రాజస్థాన్ శాసనసభలోని నేడు మొత్తం ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

గ్రామీణ ప్రాంతాలలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి "సాక్షరభారతి" పథకాలను వసూలు చేసినందుకు ప్రతిపక్షం తన తీరవనను వ్యక్తంచేసింది.

బాంబులు

హైదరాబాద్, జనవరి 23— నిన్న స్థానిక ఎల్. ఆర్. కాలేజి హయ్యర

సోవియెట్ ప్రధాని కోసిగిన్ 25న న్యూఢిల్లీ రాక

హరిద్వార్, జైపూర్‌లను కూడా సందర్శించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 22 — సోవియెట్ ప్రధాని కోసిగిన్ 25 వతేదీ మధ్యాహ్నం ఇటలీగంటకు పాలం విమానాశ్రయంలో దిగుతారు. మన దేశంలో ఆయన అయిదు రోజులుంటారు.

రాజధానిలో కార్యక్రమాలలో పాల్గొన డమే గాకుండా, హరిద్వార్ వెళ్ళి రష్యన్ సహకారంతో నెలకొల్పబడిన యాంటిబయాటిక్స్ ఫ్యాక్టరీని, హెవీ ఎలక్ట్రికల్స్ ఫ్యాక్టరీని కూడా ప్రధాని కోసిగిన్ సందర్శించనున్నారు. జైపూర్ కూడా ఆయన సందర్శించ గలరని తెలుస్తున్నది.

శ్రీ కోసిగిన్ వెంటవచ్చే బృందంలో 30 మంది పత్రికలు వారు

ఢిల్లీలో రాష్ట్రపతి, నెహ్రూ మ్యూజియం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రష్యన్ స్టడీస్‌లను ప్రధాని కోసిగిన్ సందర్శిస్తారు. శుక్రవారంనాడు జరిగే రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరౌతారు.

ఇండియానుంచి నిత్యావసర వస్తువులు

అధికంగా కొనడానికి సోవియెట్ యూనియన్ సమ్మతి

న్యూఢిల్లీ, జనవరి 22— భారతదేశం నుంచి నిత్యావసర వస్తువులను అధికంగా కొనడానికి సోవియెట్ యూనియన్ సుముఖత వ్యక్తం చేసింది.

1968 వ సంవత్సరం వాణిజ్యఏర్పాట్లను తర్చించడానికి వచ్చిన సోవియెట్ ప్రతినిధి వర్గం భారత ఆర్థికస్థితిని అర్థంచేసుకుంది.

త్వరలో మన దేశానికి సోవియెట్ యూనియన్ నుంచి నాల్గు ప్రతినిధి వర్గాలు వస్తాయి. ఈ ప్రతినిధి వర్గాలు సోవియెట్ యూనియన్ భారతదేశంనుంచి కొనవలసినవస్తువుల సమగ్రాలను, సోవియెట్ కొనుగోలుదారుల అభిరుచులను తెలుపుతాయి.

దుర్భిక్ష ప్రాంతాల సహాయానికి కృషి

మారటోరియం ప్రకటించాలని ప్రభుత్వానికి శ్రీ రంగా సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ జనవరి 22— దుర్భిక్షానికి లోనైన శ్రీకాకుళం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలకు, కృష్ణాజిల్లా మాజీవిడు తాలూకాకు చెందిన కొన్ని ప్రాంతాలలో ఆయిన గ్రస్తులైన రైతులు తేరుకునేందుకు అనువుగా ప్రభుత్వం "మారటోరియం" ను ప్రకటించాలని అఖిల భారత స్వతంత్ర పార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎన్. జి. రంగా నేడు ఇక్కడ తెలిపారు.

కరువు నివారణ చర్యలను గైకొనడంలో ప్రభుత్వం తగు శ్రద్ధ వహించడంలేదని, ఇప్పటికైనా రైతులు ఇక్కట్లను గుర్తించి వారికి దుకాణాలద్వారా ఆహార ధాన్యాలను నిర్మయించాలని, వ్యవసాయం కొనసాగించడానికి చేయవలసి, సూచనలలో పూడికలు తీయించాలని, ధాన్య సేకరణ పిలిపివేయాలని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం అంతర్జాతీయ సహాయ సంస్థల సర్దించి, ఆహార ఎగుమతులను మందులను ఆయా ప్రాంతాలకు రామకృష్ణ మిషన్ వంటి ప్రజాహిత సంస్థల ద్వారా దుర్భిక్షానికి గురియైన జనానికి అందచేయాలని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్ విషయం ప్రస్తావించి హైదరాబాదులో లక్షలాది మూసాయలు వ్యయమయినవి. అఖిలభారత కాంగ్రెస్ సభలు నిర్వహించినా. జైపూరు, మహారాష్ట్రాల సహకారం, పొందలేకపోవడం రాష్ట్ర దురదృష్టమని అన్నారు. ఇటీవల ప్రభుత్వంచే నియమించబడిన భూముల వ్యాధిని బట్టి సమితి సంఘ సభ్యులు నాగార్జునసాగర్ సందర్శించి, క్రెస్ట్ గేట్ల నిర్మాణావశ్యకతపై తమ అభిప్రాయాలు వెల్లడించారని తెలియజేశారు.

వివరణలైన ఇంజనీర్లు, డాక్టర్ల, పెంచి మేలు ఎటువంటి ప్రయత్నం చేస్తున్నారో వారి నివారణ అధికారులను నిర్వర్తించ, వాటికి వర్షమైనను అయాయించే కార్యక్రమంలో వారిని వినియోగించాలని, తరువాత ఎరిస్టులు ఎక్కడ ఇడిస్తున్నారు ఆ ఎత్తులను అవలంబించవలసిన తమను సూచించాలని, టిటిమాట్ హాయిలో కూడా ఇదేవిధంగా అనుసరించేవారని శ్రీ రంగా తెలిపారు.

భాషా సమస్య విషయమై ప్రస్తావించి ఆంధ్రుల ఉద్యోగులు తమ అవసరాన్ని నిరూపించుకున్నారని అయితే ఉద్యోగులు అధ్యయనం కొంపకు వాల్సినదని, దేశసమైక్యతకు భంగం వాటిల్లకుండా దిగవలదని అయన విజ్ఞప్తి చేశారు.

హిందీయేతర ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యార్థుల అసంతృప్తి నివారణకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ లభించేయాలని, విద్యార్థులు [illegible] రంగా ఇటీవల నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్ జరిగిన ఎత్తికో సంఘటన సమావేశంలో తెలియచేశారు.

"నాయకుని ఎన్నుకునే అధికారం సమన్వయ సంఘానికి లేదు"

— యు. పి. ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, జనవరి 23—

